విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 06 మార్చి 2024 8పేజీలు

భూత నాథునిపై

శివయ్య వైభవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళ వారం రాత్రి జగద్రక్షకుడైన పరమశివుడు గంగాదేవి సమేతుడై భూత వాహనంపై అధిరోహించి పురవిహారం చేశారు. జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు చిలుక వాహనంపై స్వామి వారిని అనుసరించారు. మూషిక వాహనంపై వినాయక స్వామి, చప్పరాలపై శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప, స్వామి, అమ్మవార్లను అనుసరించారు. అంతకు మునుపు ఆలయంలోని అలంకార మండపంలో పంచమూర్తులకు ఆలయ పురోహితులు విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం పురవిహారానికి తీసుకువచ్చారు. నూతన రాజగోపురం గుండా తేరువీధులోకి ప్రవేశించారు. ఆ తరువాత నెహ్రూవీధి, నగరివీధి, బజారు వీధి గుండా స్వామి, అమ్మవార్ల ఊరేగింపు జరిగింది. భూత, చిలుక వాహనాలపైన పురవిహారం చేస్తున్న శివ, పార్వతులను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు,ఆలయఅధికారులు,పురప్రముఖులుపాల్గొన్నారు.

జర్నలిస్టుల విధులను అడ్డుకున్న

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

వివరాలు 8లో

జగన్ మామయ్యా...!

మా ఆకలి తీర్చేదెవరు...?

ఆరు మాసాలుగా అందని భోజనపు బిల్లులు - కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయని వైనం

ట్యూటర్లు జీతాల కోసం నిరీక్షణ

విశాలాంధ్ర-తొట్టంబేడు : పిల్లల ఆకలి దప్పుల తీర్చే వారిలో తల్లిదండ్రుల తరువాత స్థానం మేనమామదే. అందుకే మేలు కోరే వాడు మేనమామ అంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు తనను తాను మేనమామగా ప్రచారం చేసుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి... వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు అందించే ఆహారానికి ఆరు నెలలుగా బిల్లులు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులకు సరైన పోషకాహారం అందించలేక వార్డెన్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఉన్న వాటితో సర్దుబాటు చేస్తున్నారు. కొందరు వార్డెన్లు సొంత డబ్బుతో సరుకులు తెచ్చి పిల్లల ఆకలి తీర్చుతున్నారు. తిరుపతి జిల్లా పరిధిలోనే సుమారు రూ.6.50కోట్లు డైట్ బకాయిలు ఉన్నాయి. వసతి గృహ విద్యార్థులు ఆరు మాసాలుగా కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించలేదు. వసతి గృహాల్లో 10వ తరగతికి బోధించే ట్యూటర్లకు మొదటి నుంచి ఇంతవరకు పైసా వేతనం కూడా ఇవ్వలేదు. పైకి ప్రగల్బాలు పలికే ముఖ్యమంత్రి జగన్... క్షేత్ర స్థాయిలో పేద విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడం లేదు.తిరుపతి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు 62 ఉన్నాయి. ఈ వసతి గృహాల్లో సుమారు 4,300మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇక తిరుపతి జిల్లాలో 65 వెనుకబడిన తరగతుల వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 21 పోస్టు మెట్రిక్ కాగా... మిగిలిన 44 ప్రి-మెట్రిక్ వసతి గృహాలు. జిల్లా వ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో సుమారు 5,300మంది విద్యార్థులు ఉంటున్నారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల కోసం నెలకు ఒక్కొక్కరికి రూ.1,500వంతున చెల్లించాల్సి ఉంది. బిల్లులు సకాలంలో చెల్లిస్తేనే

2లో

ప్రజలకు అందుబాటులో ఉంటాం

- జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణకాంత్ పటేల్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా నూతన ఎస్పీగా శ్రీ కృష్ణ కాంత్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. గతంలో రంపచోడవరం, కర్నూలు జిల్లా అదనపు ఎస్పీగా, విజయవాడ కమిషనరేట్‌లో శాంతి భద్రతల డిసిపి గా విధులు నిర్వర్తించారు. సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి జిల్లాకు ఎస్పీగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా రానున్న సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, అత్యంత ఖచ్చితత్వంతో సమగ్రంగా ప్రణాళికలను రూపొందించి ముందుకు తీసుకువెళ్తా మన్నారు. అలాగే తాను, తన టీం అయిన జిల్లా పోలీసులు అందరం కలసి మొదటి ప్రాముఖ్యతగా తీసుకొని అమలు పరుస్తామన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికలకు సన్నాహక చర్యలలో భాగంగా అంతర్ రాష్ట్ర, జిల్లా చెక్పోస్టుల వద్ద తగిన పోలీసు సిబ్బందిని, కేంద్ర సాయుధ బలగాలను నియమించి సమర్ధవంతంగా తనిఖీలు చేపట్టి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉక్కు పాదం మోపుతామన్నారు. అదే సమయంలో ఏలాంటి అక్రమణ రవాణా జరగకుండా అడ్డుకట్ట వేస్తామని ఈ సందర్భంగా అన్నారుతిరుపతి అంటే ప్రముఖ పుణ్యక్షేత్రం నిత్యం భక్తులు తాకిడి ఉంటుంది. భక్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మానవసేవయే మాధవ సేవగా భావించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలను కాపాడుకుంటూ, అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటా మన్నారు. ముఖ్యంగా జిల్లాలో శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం, శ్రీ సిటీ పారిశ్రామిక వాడ, వంటి సంక్లిష్టమైన మౌలిక సదుపాయాలు నెలకొని ఉన్నాయి. ఇక్కడ కూడా తగిన గట్టి భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు.

2లో

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు అందరు బాధ్యతతో పని చేసి ఎలక్షన్స్ ను విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిన షన్మోహన్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు జిల్లా ఎస్పీ జాషువ, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తో కలసి సార్వత్రిక ఎన్నికలు లో భాగంగా నామినేషన్ల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్స్ ,యం.సి.సి, ఎలక్షన్స్ వ్యయం మనేజ్మెంట్, ఎస్ ఎస్ టి,ఎఫ్ ఎస్ టి,వి.ఎస్.టి,వి వి టి, మరియు అకౌంట్స్ టిమ్స్ అధికారులు ఎలక్షన్స్‌లో నిర్వహించవలసిన బాధ్యతలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు అందరూ బాధ్యతతో పనిచేసి జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహిద్దామని తెలిపారు.ఇతర జిల్లా కంటే చిత్తూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి ఉంటుందని ఎందుకు అంటే తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రల సరిహద్దులు ఉన్నాయని తెలిపారు.

2లో

మా ఆకలి తీర్చేదెవరు...?

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి కల్పించే అవకాశం ఉంది. అయితే జగన్ సర్కారు గత ఏడాది సెప్టెంబరు మాసం నుంచి వసతి గృహ విద్యార్థులకు డైట్ ఛార్జీలు చెల్లించలేదు. ఈ కారణంగా వార్డెన్లే ఈ భారం భరించాల్సి వస్తోంది. బాకీ ఎక్కువ అయిపోవడంతో చాలా మంది దుకాణదారులు సరుకులు ఇవ్వడానికి ససేమిరా అంటున్నారు. దీంతో కొందరు వార్డెన్లు తమ సొంత డబ్బులతో వసతి గృహ విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారు. అయితే ఈ విషయం బయట చెబితే ప్రభుత్వం తమపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని భయపడుతున్నారు. సకాలంలో డైట్ బిల్లులు చెల్లించాలని వార్డెన్లు మొర పెట్టుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.కాస్మోటిక్ ఛార్జీలూ కరువేప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఆరు మాసాలుగా కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించలేదు. ఈ సొమ్ము కూడా రూ.లక్షల్లో బకాయి పడింది. 3 నుంచి 6వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నెలకు రూ. 175లు... 7 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు నెలకు రూ.200లు... ఇంటర్మీడియట్, ఆ పై చదివే విద్యార్థులకు నెలకు రూ. 250లు వంతున కాస్మోటిక్ ఛార్జీలు నిర్ణయించారు. ఈ సొమ్ముతో విద్యార్థులు సబ్బులు, నూనె, పౌడరు, పేస్టు వంటివి కొనుగోలు చేసుకుంటారు. అయితే జగన్ సర్కారు ఆరు నెలలుగా వసతి గృహ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు. దీంతో వారు తమ తల్లిదండ్రులపై ఆధారపడ వలసి వస్తోంది. ట్యూటర్లకు గౌరవ వేతనం ఏదీ..?వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి చదివే విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే ఆశయంతో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం కోసం ట్యూటర్లను నియమించారు. ఒక్కో వసతి గృహంలో నలుగురు వంతున ట్యూటర్లను ఏర్పాటు చేశారు. వీరికి నెలకు రూ. 1,500వంతున గౌరవ వేతనం నిర్ణయించారు. గత ఏడాది సెప్టెంబరు మాసంలో ఈ ట్యూటర్ల నియామకం జరిగింది. అయితే నాటి నుంచి నేటి వరకు వీరికి పైసా గౌరవ వేతనం కూడా చెల్లించలేదు. ఈ నెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమకు గౌరవ వేతనం చెల్లిస్తుందో... లేదోనని ట్యూటర్లు ఆందోళన చెందుతు న్నారు. తిరుపతి జిల్లాలో ట్యూటర్లకు సుమారు రూ. 50లక్షల వరకు బకాయిలు చెల్లించ వలసి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే...రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాల్లో డైట్ బిల్లులు రూ. 54కోట్ల వరకు ప్రభుత్వం బకాయి ఉంది. రాష్ట్రంలో గిరిజన వసతి గృహాలు 548 ఉండగా... అందులో సుమారు 1.25లక్షల మంది ఉంటున్నారు. వీరికి డైట్ బకాయిలు సుమారు రూ. 30కోట్లు చెల్లించాలి. ఇక 1,109 బీసీ వసతి గృహాలు ఉండగా ... వీటిలో సుమారు 89వేల మంది ఉంటున్నారు. వీరికి సుమారు రూ. 16కోట్లు డైట్ బకాయిలు ఉన్నాయి. ఇక సాంఘిక సంక్షేమ వసతి గృహాలు 1,050 ఉండగా అందులో సుమారు 83వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరికి సుమారు రూ. 8కోట్లు డైట్ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు వెంటనే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండు చేస్తున్నారు. అదేవిధంగా ట్యూటర్ల బకాయిలు కూడా చెల్లించాలని వారు కోరుతున్నారు.

అందుబాటులో ఉంటా

(మొదటి పేజీ తరువాయి)అదేవిధంగా తిరుపతి జిల్లా తమిళనాడు రాష్ట్రంలో ఎక్కువగా సరిహద్దును కలిగి ఉంది, కర్ణాట కకు దగ్గరగా ఉంది. కావున ఇరుగు పొరుగు జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సరిహద్దుల ద్వారా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ముమ్మరం చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తించే మనకు ఎన్నో కేసుల బాధ్యతలు ఉంటాయి. అయితే బాధితులు వారి కున్న ఒకే సమస్య గురించి స్టేషన్కు వస్తారు. వారితో మర్యాదగా మాట్లాడి వారిపట్ల సానుభూతివరుడై, చాలా సహనంగా వారి సమస్యను తెలుసుకొని పరిష్కార మార్గం చూపాలి. పోలీసులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ చట్ట ప్రకారం నిర్దేశించిన విధులను నిర్వహించాలని, తన టీం అయిన జిల్లా పోలీసులకు పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికల సమయంలో మీడియా వారి సహాయ సహకారం ఎంతైనా ఉంది. ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన మూల స్తంభమైన మీడియా వారు నిత్యం ప్రజాస్వామ్య పరిరక్షణకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైని ఐపీఎస్ దేవరాజ్ మనీష్ పాటిల్, అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, విమల కుమారి నేర విభాగం, సెబ్ రాజేంద్ర, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి జిల్లా ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) ఎన్నికల విభా గంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (యం సి సి) చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే 100 నిమిషాల వ్యవధిలో పరిశీలించి నివేదికను పంపవలసి ఉంటుందన్నారు. నిర్లక్ష్యం చేసినచో చాలా ఇబ్బందులు పడవలసివస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి తొమ్మిది మంది ఎన్నికల పరిశీలకులు జిల్లా కు రావడం జరుగుతుందని, వారు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుంటారని, అందుకోసం అధికారులందరూ జాగ్రత్తగా బాధ్యతతో వారి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏ రోజుకు సంబంధించిన పనులను ఆ రోజే పూర్తి చేసి నివేదికను ఈసీకి జిల్లా ఎన్నికల అధికారికి సంబంధిత ఆర్ ఓ లకు పంపించాల్సి ఉంటుందన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చినప్పటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికలు పూర్తి అయినంతవరకు యం సి సి ఆములులలో ఉంటుందన్నారు.ఎలక్షన్స్ కు సంబంధించి హ్యాండ్ బుక్స్ పూర్తిగా చదవడం వల్ల సులువుగా ఎలక్షన్స్ విధులను నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మండల స్థాయిలో అయితే మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తుంటారని తెలిపారు.ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ ప్రైవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డిఎస్పి నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియజే యాలన్నారు.రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఖర్చు ను సం బందితా పార్టీల అకౌంట్స్ జమచేయాలని,నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాలకు జమచేయాలన్నారు.అకౌంట్స్ టిమ్స్ తప్పని సరిగా ఖర్చులను శాడో రిజిస్టర్ నమోదు చేయాలన్నారు.ఎస్ ఎస్టి ,ఎఫ్ఎస్టి టిమ్స్ ప్రతి రోజు జరిగిన సంఘటన కు సంబందించిన వీడియో గ్రావి తో పాటు పంచనామ సి ఈ ఓ, జిల్లా ఎన్నికల అధికారికి, జిల్లా ఎస్పీకి నివేదికను పంపించాలన్నారు. అభ్యర్థుల ప్రచారంఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడు స్పీకర్లు ఉపయోగించుకోవచ్చునని, రాత్రి 10 గంటల తర్వాత ప్రచారం చేసినట్లు అయితే వైలేషన్ క్రింద కేస్ బుక్ చేయాలన్నారు,వివిధ టిమ్స్ కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఎలక్షన్స్ విధులలో ఏది తెలికగా తీసుకోకూడదని తెలిపారు.ఎలక్షన్స్ కోడ్ వచ్చిన వెంటనే ప్రతి కార్యాలయాలలో ప్రభుత్వ అభివృద్ధికి సంబంధించి ఫొటోస్,బ్యానర్లు వెంటనే తొలిగించాలన్నారు.

చిత్తూరు అభివృద్ధికి ప్రభుత్వం కట్టబడి ఉంది

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం చుడా పరిధిలో చిత్తూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణంలో రూ. 5.95 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి భూమి పూజ చేశారు.సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చుడా పరిధి లో చిత్తూరు పట్టణం లోని సంతపేట వద్ద రూ. 30 లక్షలతో చిన్న పిల్లల పార్కుకు, కొడిగుంట ఎం ఐ జి లే ఔ రూ. 5.65 కోట్లతో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఫేజ్ -1 పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు పట్టణంలో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని, పార్క్ నిర్మాణం పూర్తి అయినట్లైతే చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఆహ్లాదకర వాతావరణంలో గడపడానికి అవకాశం ఉంటుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల కోసం టౌన్ షిప్ ల ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, భవిష్యత్ లో మరిన్ని టౌన్ షిప్ ల కొరకు లే అవుట్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పేదల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ చుడా పరిధిలో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఫేజ్ -1 లో భాగంగా చిత్తూరు పట్టణం లో ఇంటి స్థలాలు అందించడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా చుడా పరిధి లో గల కొడిగుంట ప్రాంతం లో 35 ఎకరాలు సేకరించి అందులో ఉపయుక్తంగా ఉన్న 9 ఎకరాలలో 85 ప్లాట్ లు ఏర్పాటు చేసి పంచడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప,నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ లు రాజేష్ కుమార్ రెడ్డి,చంద్ర శేఖర్,ఏపీఎస్ఆర్టి సి మాజీ వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి,చుడా వైస్ ఛైర్మన్ విశ్వనాథ్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడలు

విశాలాంధ్ర - కార్వేటినగరం :పాఠశాల వార్షిక దినోత్సవం పురస్కరించుకుని డి.ఎం.పురం ఉన్నతపాఠశాలలో మంగళవారం ప్రారంభమైన క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి.ఎం.పురం ఎం.పీ. టీ. సీ ధనశేఖర్ మరియు హెచ్.ఎం కేశవులు క్రీడలను ప్రారంభించారు. బాల,బాలికలకు కబడ్డీ , వాలి బాల్ , త్రో బాల్ ,హ్యాండ్ బాల్ , డిస్కస్ త్రో , జావెలి న్ త్రో, క్రికెట్ ,షాట్ పుట్ ,పరుగు పందేలు జూనియర్ ,సీనియర్ స్థాయిలో జరుపుతు న్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తిరు మల రాజు తెలిపారు.ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు ఎం.పీ. టీ. సీ అందిస్తారని హెచ్.ఎం తెలిపారు.క్రీడల్లో బాగా రానించే విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటారని ఎం.పీ. టీ. సీ ధన శేఖర్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ద్రాక్షాయని, ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, సుమతి,ఆశ,సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి,ఢిల్లీ బాబు, వెంకటరమణయ్య,రాములు, రంజిత్ కుమార్, దేశయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలన్నీ నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాలోకే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి.కోట: సంక్షేమ పథకాలన్నీ నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాలోకే నేరుగా అందించే రాష్ట్రం దేశం లోనే ఏదైనా ఉందంటే అది కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అని స్థానిక ఎమ్మెల్యే ఎన్. వెంకట గౌడ అన్నారు. మంగళవారం మండలంలోని కుంభార్లపల్లి, జవునిపల్లి పంచాయతీల్లో పర్యటించిన ఆయన అక్కడ నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రవేశ పెట్టి లబ్ధిదారులకు అందజేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాల ఫలితాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలోకే అందజస్తూ ప్రతి కుటుంబానికి అడక్కుండానే మేలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాల తో పాటు ప్రతి గ్రామంలోనూ డ్రైనేజీ ల నుండి సిసి రోడ్లు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు నాడు నేడు తో ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విధానాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం వంటి మార్పులు తెచ్చి ప్రతి పేద కుటుంబానికి మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు అందించే క్రమంలో 127 సార్లు బటన్ నొక్కారని పేర్కొన్న ఆయన మరో ఐదు సంవత్సరాలు ఇదే సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఒకటి ఎమ్మెల్యే కీ మరొకటి ఎంపీకి రెండు సార్లు ఫ్యాను గుర్తుకు బటన్ నొక్కాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్ రెడ్డి, డాక్టర్ తమీం ఖాన్, మండల కన్వీనర్ బాలగురునాథ్, స్థానిక సర్పంచ్ సుభాష్ గౌడ, ఎంపీటీసీ మురుగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీరాములు రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్ గౌడ, మైనార్టీ నాయకులు సయ్యద్ షహమీర్, స్థానిక నాయకులు హయాత్ బాషా, ఆనంద్ బాబు, జవునిపల్లి పంచాయతీ భారతమ్మ చలపతి, ఉప సర్పంచి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ శివరంజని ఆనంద్,పంచాయతీ కన్వీనర్ పి. సూరి, స్థానిక నాయకులు రామ్మూర్తి, కృష్ణ మూర్తి బాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికే మా మద్దతు

త్వరలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం : ధనుంజయ గౌడు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులు పార్థసారథి రెడ్డికే మా మద్దతు ఉంటుందని బైరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి ధనుంజయ గౌడ్ అన్నారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, కార్యకర్తలను భలోపేతం చేయడంలో పార్థ సారథి రెడ్డి కృషిచేశారనితెలిపారు. పలమనేరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా అధిష్టానం గుర్తించి ఆయనకే కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి బైరెడ్డిపల్లి మండలంలో మంచి మెజార్టీ తెప్పించే దిశగా యువతతో మమేకం, గ్రామాల పర్యటన వంటి కార్యక్ర మాలను శ్రీకారం చుట్టామన్నారు . ఎన్నికల వేడి బైరెడ్డిపల్లి మండలంలో అప్పుడే మొదలయ్యింది అన్న దానికి నిదర్శనం కాంగ్రెస్ నాయకుల హడావుడిని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్ర ప్రదేశ్ బాగుపడుతుందని, మనకు ప్రత్యేక హోదా వస్తుందని,మన బిడ్డల జీవితాలు మెరుగుపడుతాయని ధనుంజయ్ గౌడు అన్నారు. చెప్పిన మాట చెప్పి నట్టుగా చేసే దమ్ము ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో కనుమరుగైన ...మంచి రోజులు వచ్చే వరకు కూడా పార్టీ జెండా మోశాం... కానీ షర్మిల నాయకత్వంలో పార్థ సారథి రెడ్డి నేతృత్వంలో పలమనేరు నియోజకవ ర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మదర్ థెరిసా కళాశాలలో జరుగుతున్న 5జి కమ్యూనికేషన్ టెక్నాలజీ పై వర్కుషాపు

విశాలాంధ్ర - గంగవరం : మండల పరిధిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఇ విభాగపు ఆధ్వర్యంలో 5జి కమ్యూనికేషన్ టెక్నాలజీ అనే అంశంపై ఐదు రోజులు వర్క్ షాప్ ని నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. ఈ వర్కుషాపులో ఈసిఇ విభాగపు విద్యార్థులు 200 మంది పాల్గొంటున్నారు.వీరికి 5జి టెక్నాలజీ పై వివిధ అంశాలను రిసోర్స్ పర్సన్ గా చెన్నైకి చెందిన డిఏడిబి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నుండి ఇచ్చేసారని ఐదు రోజులు పాటు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తారని రవీంద్రబాబు పేర్కొన్నారు. డిఏడిబి జర్మన్ అకాడమీ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ చెన్నైకి చెందిన మిస్ టీవీ శరణ్య ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వారికి అవగాహన కల్పిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎమ్ ఆర్ సునీల్, ప్రిన్సిపాల్ లక్ష్మీ కాంత్ రెడ్డి, ఈసీఈ విభాగపు అధిపతి రామమూర్తి, హెచ్ ఓ డి లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర- తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన భర్త వెంకట సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటిింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె తొట్టంబేడు మండల పరిధి,లోని ఈదులగుంట, ఎల్ఐసీ కాలనీ, సాయిబాబాగుడి, బంగారమ్మకాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్నబాధలు ప్రజలు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ పాలనలో భూ కబ్జాలు, రౌడీయిజం, అవినీతి బాగా పెరిగి పోయిందన్నారు. వీటిని గురించి ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఈ దౌర్జన్య పాలన పోవాలంటే రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు ప్రశాంతంగా జీవించవచ్చున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, క్లస్టర్ ఇన్ ఛార్జి గాలి చలపతినాయుడు, మునిరాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, జడ్పీటీసీ అర్చనాదేవి, మునిరత్నం, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ నాయుడు, కుమార్ నాయుడు, వీరభద్రయ్య, రమేష్, బాబు, చలమారెడ్డి, పురుషోత్తం నాయుడు, బాబురావు, అమ్ములు, నరసయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని ఓడిద్దాం...దేశాన్ని కాపాడుకుందాం

- సిపిఐ యం యల్ లిబరేషన్

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి,చంద్రగిరి నియోజక వర్గాల సిపిఐ యం యల్ లిబరేషన్ మహిళా కార్యకర్తల సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.సుజాత అధ్యక్షతన మంగళవారం చంద్రగిరిలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా సిపిఐ యం యల్ లిబరేషన్ కార్యదర్శి పి.సత్తార్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి -మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అవలంభిస్త, నియంతృత్వ పోకడలత, అప్రజాస్వామికంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా పాలన సాగిస్తోందనీ ప్రశ్నించే వారిని జైలుపాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ చట్టాలను రద్దు చేసి రైతుల కష్టాన్ని దోపిడీ దారుల పాలుచేస్తోందని, రైతు ఉద్యమాలను కిరాతకంగా అణచి వేయడానికి రైతులను హతమారుస్తోందని వారిపై దమనకాండను కొనసాగిస్తోందని అన్నారు. కార్మిక చట్టాలను సవరించి కార్మిక హక్కులను కాల రాసి కార్మికులను పెట్టుబడి దారులకు బానిసలుగా మారస్తోందని, దళిత, వెనుకబడిన కులాల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోందనీ, మైనారిటీ ప్రజల మాన ప్రాణాలను హరిస్తూ, వారిని అతి కృరీరంగా హింసుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలలో మత విద్వేషాలను రెచ్చ గొట్టి దేశ సమగ్రతను విచ్చిన్నం చేస్తుందని,ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ,తన పాలనా వైఫల్యాలనుండి ప్రజా దృష్టిని మళ్ళించడానికి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేష ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని అన్నారు.దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తూ దేశ ప్రజలను మరింత పేద వారిగా మార్చి,నిరుద్యోగులను వీధుల పాలు చేసి ప్రజాకంటకంగా మారిందని అన్నారు. కనుక దేశ సమగ్రతను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పాసిస్టు బిజెపి నుండి కాపాడు కోవాలని అందుకు బి జె పి నీ,దానికి మద్దతు నిచ్చే అన్ని పార్టీలను రాబోవు ఎన్నికలలో ఓడించాలనీ, ఇండియా కూటమిని గెలిపించాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తిరుపతి సిటీ పార్టీ కార్యదర్శి బి.బాలకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు రావణాసుర- మయూర వాహనం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రావణ బ్రహ్మ వాహనంపై పరమేశ్వరుడు... మయూర వాహనంపై జ్ఞానప్రసూనాంబ అమ్మవారు పురవీధుల్లో ఊరేగనున్నారు. లంకాధీశు డైన రావణబ్రహ్మపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ స్వామి వారు... మయూర వాహనంపై అమ్మవారు కావనున్నారు. కాగా ఉదయం పరమేశ్వరుడు హంస వాహనం పైనా... పార్వతీదేవి యాళి వాహనం పైనా పురవీధుల్లో ఊరేగుతారు.నేడు గాంధర్వరాత్రి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ తిరునాళ్లను గాంధర్వరాత్రిగా పిలుస్తారు. గాంధర్వ రాత్రి అంటే రావణాసురుడు ప్రధాన భూమిక పోషించగా... నారద తుంబర్లతో పాటు గాంధర్వులు సమావేశమై సకల దేవ, భూత గణాల సమక్షంలో పరమేశ్వరుని కీర్తిస్తారు. ఈ నేపథ్యంలో స్వామివారు రావణాసురునిపై... అమ్మవారు మయూర వాహనంపై ఊరేగుతారు.

ఎంజియం స్కూల్ హెడ్‌మాస్టర్‌ని

సస్పెండ్ చేయాలి

విద్యార్థులుని విచక్షణ రహితంగా చితకబాదిన పోలీస్‌లను సస్పెండ్ చేయాలి

– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి

విశాలాంధ్ర- తిరుపతి : స్థానిక తిరుపతి లోని ఈస్ట్ పోలీస్ స్టేషన్ ముందు ఏఐఎస్ఎఫ్ అద్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతూ తిరుపతి లోని భైరగిపట్టేడ ఎమ్జీఎమ్ స్కూల్‌లో బాత్ రూమ్ ఫర్నిచర్ డామేజ్ అయ్యాయని స్కూల్ హెచ్ఎమ్ కావాలనే కొంతమంది విద్యార్థుల మీద నేపం వేసి వారి పేర్లను చీటీలా రూపం లో కొంతమంది విద్యార్థులని బెదిరించి రాయమని చేపి వారి పైన వ్రాత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చి ఈ విద్యార్థులు ఏ డామేజ్ చేసిందని పోలీస్ వారికి స్కూల్ హెచ్ఎమ్ కంప్లైంట్ ఇవ్వగ వారు ఎటువంటి విచారణ జరుపకుండా విచక్షణ రహితంగా కొట్టడం చాలా దారుణం అనా న్నరు, అసలు ఆదివారం రోజు విద్యార్థులు గేట్ కి తాళం వేసి ఉంటే ఎలా వస్తారని ఇది కావాలనే బయట వారు చేసి విద్యార్థుల పైన అనవసరం గా నెట్టుతునరాని ఇవి ఎం ఆలోచించకుండా విద్యార్థులు పైన కక్ష పూరితంగా స్కూల్ యాజమాన్యం వ్యవహారం ఎం బాగా లేదని త్వరలో ఈ సంఘటన పైన కలెక్టర్ దృష్టికి, మానవ హక్కుల పరిరక్షణ వారికి కంప్లైంట్ చేసి, స్కూల్ హెచ్ఎమ్ పైన కోర్టులో పిల్ వేస్తామని తెలియచేసారు. తదుపరి కార్యాచరణ ప్రకటి స్తామని బండి చలపతి తెలియ చేసారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు నవీన్ ,ప్రవీణ్‌హరికృష్ణవిద్యార్థులతల్లితండ్రులువిద్యార్థులుపాల్గొన్నారు.

కమలం గూటికి అశోక రాజు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలో త్వరలో ఎన్నికలు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని స్థానికులు ప్రజలు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పూర్ణ పురందేశ్వరి సమక్షంలో బిజెపి పార్టీ చేరిన పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అశోక్ రాజు బీజేపీ మహిళ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు నగరి నియోజకవర్గ ఇంచార్జ్ కేరళ రాష్ట్ర ఇంచార్జ్ నిషిధరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ని ఆయన మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం వినాయకుని చిత్రపటంతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమం లో బీజేపీ చిత్తూరు జిల్లా నాయకులు మరియు నగరి నియోజవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోయిలల్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల ల్వార్ తిరుమంజనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయం శుద్ధి చేయడంతో పాటు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ డిప్యూటీ ఈవో జి.దేవేంద్ర బాబు, సూపరిం టెండెంట్ ఆర్ శ్రీనివాసులు, ఆలయ తనిఖీదారు పి. రవికుమార్ రెడ్డి సిబ్బంది జి. ఆనంద్, ఇ. సదా శివయ్య ఆలయ అర్చకులు సీహెచ్‌వీరమణాచార్యులు,గోపి,కృష్ణ,బాబు,జయస్వామి పాల్గొన్నారు.

సేవ్ ఇండియా-రిజెక్ట్ బిజెపి

- చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - పుంగనూరు : ప్రభుత్వం దేశవ్యాప్తంగా నూతనంగా జాతీయ విద్యా విధానం- 2020 ని తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ "సేవ్ ఎడ్యుకేషన్ - రిజెక్ట్ ఎన్ఇపి సేవ్ ఇండియా - రిజెక్ట్ బిజెపి"అనే నినాదంతో దేశవ్యాప్తంగా అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కోటి మందితో సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పుంగ నురులోని వివిధ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో - 2020 ని అమలు చేయడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 117 , 118 నీ తీసుకువచ్చి మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు.దీని పర్యవసానంగా లక్ష మందికి పైగా విద్యార్థులు 2023- 24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేటు పాఠశాలలకి వలసలు వెళ్లారని అన్నారు. 5800 ఏకోపాధ్యాయ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్స్ ని భర్తీ చేయకుండా నిరుద్యోగుల పుట్టగొడుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లని భర్తీ చేయడానికి + 0 107, 108 లను తీసుకువచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వ్యతిరేకంగా 50 శాతం సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించి మెడికల్ సీట్లను ప్రభుత్వం బహిరంగంగా అంగట్లో సరుకుల అమ్మకానికి పెట్టిందన్నారు.పేద విద్యార్థులను పీజీ విద్యకు దూరం చేయడానికి 77 తీసుకువచ్చి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఎన్సీఈఆర్టీ నుండి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి గాంధీని చంపిన గాడ్సే లాంటి దేశద్రోహుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చుతూ స్వాతంత్ర సమరయోధుల చరిత్రను వక్రీకరి ంచడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జాతీయ సమైక్యతకు, సమగ్రతకు, లౌకిక వాదానికి విఘాతాన్ని కలిగిస్తున్నదని, విద్య ను కార్పొరేటీకరణ, కాషాయకర లాంటి విషపూరిత బీజాలు విద్యార్థుల మెదడు లలో నింపడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, అందరికీ ఉచిత, ఉపాధి మరియు ఆరోగ్య సౌకర్యాలను ప్రభుత్వం మాత్రమే అందించగలదు. దీనిని సాధించడానికి దేశవ్యాప్తంగా స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23 వ తేదీ ప్రారంభించి, దేశ స్వతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ,రాజు గురు ,సుఖదేవ్ వర్ధంతి మార్చి 23వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 5 కోట్ల మందితో సంతకాలు సేకరణ కార్యక్రమానికి జాతీయ సమితి పిలుపునివ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,మేధావులు, విద్యావంతులు , కవులు , కళాకారులు రచయితలు , ప్రజాస్వామ్యక వాదులు , అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేసి దేశాన్ని మతోన్మాదుల నుంచి కాపాడాలని కోరారు.

నాణ్యమైన భోజనం ఏర్పాటుచేయాలి

- ఎంఈఓ ఆవల మునిసుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వేసవికాలం సమీపిస్తున్న సమయంలో విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని రెండవ విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని వేణుగోపాలపురం ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం రెండవ విద్యాశాఖ అధికారి తనిఖీ చేశారు, పాఠశాలలో విద్యార్థుల చదువు వారి క్రమశిక్షణ పై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు, విద్యా వార్షికోత్సవ విధివిధానాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని విద్యార్థులకు అందిస్తున్న విద్య, విద్యాసామర్థ్యాలు వినియోగాలపై వివరాలను తెలుసుకున్నారు, విద్యార్థులకు అందించే రాగి జావా, మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పెట్టాలి, వంట పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పేద విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటు చేయాలని వెల్లడించారు,విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలు కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత విజయాలు సాధిస్తారన్నారు. పాఠశాల వేసవి కాలంలో విద్యార్థులకు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా విద్యార్థులకు సౌకర్యాలు తో పాటు వేసవి సూచనలు సలహాలు అందించాలని జాగ్రత్తలు పాటించాలని వెల్లడించారు,

ఆప్యాయతలు వెల్లివిరుస్తున్నారు... ప్రతి ఇల్లు పులకరిస్తోంది

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, పనపాకం పంచాయితీ పాకాలవారిపల్లి గ్రామంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ పర్యటిస్తున్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని - బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పనపాకం చేరుకున్న పులివర్తి వినీల్ కి జనసేన, టీడీపీ నాయకులు భారీ స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తున్నారు. తన తండ్రి పులివర్తి నాని ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ఎస్ఆర్) దాతృత్వం

- అన్నదానానికి 50,000 విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ఎస్ఆర్) మరోసారి తన సేవ గుణాన్ని దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేట కుందేటి వారి వీధిలోని ఉన్న బృహదీశ్వర ఆలయం ఈనెల 8వ తేదీన మాహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహణకు తనవంతుగా 50,000 విరాళం అందజేశారు. ఆ విరాళం మొత్తాన్ని సోమవారం తన నివాసంలో కుందేటి వారి వీధి యువతకు ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ప్రతియేటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుందేటి వారి వీధిలోని బృహదీశ్వర ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి సామాను శ్రీధర్ రెడ్డి విరాళాలు అందజేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా సామాను శ్రీధర్ రెడ్డి (ఎస్ ఎస్ ఆర్) దాతృత్వాన్ని సేవాతత్పరతను పలువురు అభినందించారు.

సుబ్రమణ్యస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.39 వేలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: సంస్థానాధీశుల కట్టడాల్లో ప్రసిద్ధి చెందిన స్కంధపుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వళ్లీ,దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయం హుండీ ఆధాయం రూ.39.624 వచ్చినట్లు ఆలయ అధ్యక్షుడు కే.కేశవరెడ్డి అన్నారు. మంగళ వారం ఆలయ ఆవరణంలో ఏ.ఎస్.ఐ మునికృష్ణ సమీక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి మాట్లాడుతూ 75 రోజులకు రూ.39.624లు హుండీ ద్వారా ఆధాయం వచ్చిందని వచ్చిన ఆధాయాన్ని ఆలయ అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈఓ క్రిష్ణనాయక్.కమిటీ సభ్యులు పయణిరెడ్డి, హరి, సిబ్బంది బాలయ్య, పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలపై

ఇప్పుడు సమీక్ష సమావేశాలు ఎందుకో?

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ డివిజన్ పరిధికి సంబంధించి నియోజకవర్గం లో కొనసాగుతున్న పలు ప్రభుత్వ భవన నిర్మాణాల ప్రగతిపై మంగళ వారం పంచాయతీరాజ్ ఎస్సీ శంకర్ నారాయణ ,ఈఈ సత్యనారాయణ రెడ్డి సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగానే నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో కొనసాగుతున్న సచివాలయ భవన నిర్మాణాలు,రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలతో పాటు గడపగడపకు మన కార్యక్రమంలో మంజూరైన రోడ్లు ప్రగతిపై ఎస్సీ శంకర్ నారాయణ సమీక్షించారు. భవన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత గుత్తేదారులకు అందవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలంలో ప్రస్తుతం రెండు గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తికాగా మరో పదకొండు స్లాబ్ దశలో ఉన్నట్టు ఇంజనీరింగ్ అధికారులు పేర్కొన్నారు. అలాగే 9 రైతు భరోసా కేంద్రాలకు గాను ఆరు పూర్తయింది. నాలుగు హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల్లో ఒకటి పూర్తి కావడం జరిగింది అన్నారు. అయితే మార్చి నెలాఖరులోపు స్లాబ్ దశలో ఉన్న సచివాలయ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని పిఆర్ ఈఈ సత్యనారాయణ రెడ్డి కోరారు. అయితే ఎన్నికల షెడ్యూలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వ భవన నిర్మాణాల ప్రగతిపై జిల్లా ఉన్నతాధికారులు హడావుడిగా సమీక్ష సమావేశాలు నిర్వహించడం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సచివాలయ భవన నిర్మాణాలు ప్రారంభమై మూడున్నర ఏండ్లు పూర్తి కావస్తున్న దీనిపై ఎప్పుడూ కూడా జిల్లా ఉన్నతాధికా రులు సమీక్షించిన దాఖలాలు లేవు. పైగా ఈ మూడేళ్లలో సచివాలయ భవన నిర్మాణాలను పూర్తి చేయించే విషయంలో తగు నిర్దిష్ట చర్యలు అధికారులు తీసుకున్న పాపాన పోలేదు.కేవలం దీనిపై మండల స్థాయిలో తూతూ మంత్రంగా సమీక్షలు తప్ప,భవన నిర్మాణాలు నత్త నడకన సాగడం పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించిన దాఖలా లు కనిపించలేదు. మరి ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సచి వాలయ అసిస్టెంట్ ఇంజనీ ర్లతో సమీక్షలు జరపడం వల్ల ప్రయోజనం ఏమిటో బోధపడటం లేదు. మరి ప్రస్తుత సమీక్షల వల్ల నిర్మాణాలు ఉన్న ప్రభుత్వ భవనాలు పూర్తి అవుతుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. దీనిపై జిల్లా అధికారులు ఎలా ముందుకు వెళ్తారో చూడాలి. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ డిఈ మధుసూదన్ ,ఇంజనీర్లు దేవి ప్రసాద్,మణి బాబు,బాలాజీ, మదన్,గ్రామ సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ఆదర్శ ప్రాయంగా మెలగాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యార్థి దశ నుంచే మంచి ప్రవర్తనతో ఇతరకు ఆదర్శ ప్రాయంగా మెలగాలని శ్రీలక్ష్మీనరసింహ విద్యాసంస్థ కరస్పాండెంట్ దిలీప్కుమార్ అన్నారు. మంగళవారం శ్రీలక్ష్మీనరసింహ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మహేశ్వరరాజు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి దశలో కీలకమైనదన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా విద్యార్థులు సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఓం అక్షరాన్ని ఏర్పాటు చేసి కొవ్వొత్తులు వెలగించారు. వీడ్కోలు సమావేశం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమంలో విద్యార్థులు చూపరులు ఆకట్టుకునే నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ధనుంజయరెడ్డి, పురుషోత్తం, రమణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

నాటుబాంబులతో అడవి పందుల వేట

పోలీస్ స్టేషన్లో అల్లప్పగుంట మహిళ ఫిర్యాదు

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండలం అల్లప్పగుంట గ్రామంలో కొందరు నాటు బాంబులతో అడవి పందులను వేటాడి మాంసం విక్రయిస్తున్నట్టు గ్రామంలోని అరుంధతి వాడకు చెందిన మంజుల మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు వివరాలు.మంగళవారం తెల్లవారుజామున తన పొలం వద్దకు వెళ్ళగా అదే గ్రామానికి చెందిన కొందరు అడవి పందిని కోస్తున్నట్టు గుర్తించి దీనిపై వారిని నిలదీశానన్నారు.దీంతో కోపోద్రిక్తులై తనపై పందిని కోసే కత్తితో పొడిచేందుకు ప్రయత్నించగా పెంచుకొని ఇంటికి పరుగులు తీశానన్నారు.గతంలో కూడా ఓ వివాదానికి సంబంధించి తనను హతమార్చేందుకు ఇంటి పరిసర ప్రాంతాల్లో నాటుబాంబులు పాతిపెట్టినట్టు ఆరోపించారు.అదే సమయంలో ఆ నాటుబాంబులను కుక్క కరిచి మృత్యువాత పడింది అన్నారు.ఈ సంఘటనపై అప్పటి ఎస్సై పురుషోత్తం రెడ్డికి ఫిర్యాదు కూడా చేసామన్నారు.తాజా సంఘటనలతో తనకు పందుల వేటగాళ్ల నుంచి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తనపై దౌర్జన్యకరంగా వ్యవహరిస్తున్న ముగ్గు రు పై కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జయహో బీసీ సదస్సుకు మండల నాయకులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రాష్ట్ర స్థాయి జయహో బీసీ సదస్సుకు మండల బీసీ నాయకులు మంగళ వారం తరలి వెళ్లారు,మంగళగిరి వద్ద నాగార్జున యూనివర్సిటీ సమీపంలో ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బీసీ సదస్సులో ముఖ్య అతిథిలుగా టీడీపీ అధినేత చంద్ర బాబు, జనసేన పా ర్టీ అధినేత పవన్కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చెనా యుడు, రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో జరిగిన,జయహో బీసీ సదస్సుకు సత్యవేడు నియోజకవర్గం నుంచి, రైతు సంఘం కార్య దర్శి భాస్కర్ యాదవ్, నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు వెంకటాచలం, మండలంలో బీసీ నాయకులు అనేకమంది నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బీసీ సోదరు లు, టీడీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సభకు వెళ్లారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - తడ : మండల పరిధిలోని రామాపురం కుప్పం వద్ద సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు (60) మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది తడ పోలీసుల సమాచారం మేరకు చెన్నై నుండి నెల్లూరు మార్గంలో రామాపురం కుప్పం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందినట్లు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదే హాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ ఎస్సై పి నరసింహారావు తెలిపారు.

ప్రమాదవశాత్తు గాయపడిన తేజను పరామర్శించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పరిధిలోని ముంగిల పట్టు గ్రామానికి చెందిన మోహన్ నాయుడు కుమారుడు తేజ ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మరియు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వెళ్ళి తేజ ను పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోటిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'నారీ శక్తి వందన్ ర్యాలీ'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తిలో నారీ శక్తి వందన్ యాత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ మాడవీధుల్లో జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పనకు కృషిచేసిన మోదీకీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర మహిళామోర్చా ఉపాధ్యక్షురాలు చాగనం శైలజ, కార్యదర్శి వీరవనేని పద్మ, జిల్లా అధ్యక్షురాలు వేదవతి రాయల్, కార్యవర్గ సభ్యులు కండిగ ఉమ, ప్రశాంతి రాజు, ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞ శ్రీ, ఉమా సింగ్, సుమశ్రీ, సుశీలమ్మ, అంకమ్మ, బుజ్జమ్మ, ప్రశాంతి, హేమ, తల్లం గీత, మల్లికమ్మ, జిల్లా సెక్రటరీ మేళగారం సుబ్రమణ్యం రెడ్డి, ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కునాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, ఈగల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కొట్టే వారాహి రథం ప్రారంభం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వ సాధనే లక్ష్యంగా కొట్టే ఉదయభాస్కర్ సౌజన్యంతో కొట్టే సాయి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తోన్న కొట్టే వారాహి వాహనాలను మంగళవారం శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. కొట్టే వారాహి వాహనాలకు ఎటువంటి ఆటంకం కలగకూడదని పూజలు నిర్వహించి కొబ్బరి కాయ కొట్టారు. టీడీపీ, జనసేన కలయికతో వైసీపీ పాలన అంతం కాబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జల రిషితారెడ్డి, కొట్టే సాయి, ముని కుమార్, మహేష్, విజయ్ కుమార్, కంఠా రమేష్, జయప్రకాష్, కొట్టే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భూఆక్రమణపై తహసిల్దార్కు ఫిర్యాదు

విశాలాంధ్ర- సత్యవేడు: మండలంలోని చిన్నఈటిపాకం పంచాయతీ పాలగుంట గ్రామంలో పేదల ఇండ్ల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించు కుంటున్నారని సర్పంచ్ గోవింద్ స్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులు పలువురు తహసిల్దార్ రామాంజనేయులుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోవిందస్వామి మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 312/ఏ, 313/8, 314, 316 భూమిని 2004లో అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ పథకం క్రింద గ్రామంలోని పేదలు 73 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి, రోడ్లు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు . ప్రస్తుతం 27 కుటుంబాలు ఇల్లు కట్టుకొని సుమారుగా 15 సంవత్సరాలుగా నివసిస్తున్నారని తెలిపారు. జగనన్న ఇంటి పథకంలో కూడా మరికొందరికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ భూమి లో పాతశాలకు, శ్మశానవాటికకు ఈ భూమి ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ఈ భూమిలో గ్రామానికి చెందిన ఆనందయ్య అనే వ్యక్తి, అతని కుమారుడు కానిస్టేబుల్గా పనిచేస్తున్న జ్ఞానశేఖర్ రెండు రోజుల క్రితం ఎక్కు వేటర్ తీసుకొచ్చి భూమిలో దౌర్జన్యంగా ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి పేదల కోసం కేటాయించిన ఈ భూమిని ఆక్రమణదారుల చెర నుండి కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, శ్రీరాములు, నాగరాజు, రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మండలం లోని బైరవరం గ్రామంలో బాపన మస్తాన్ (పెద్దయ్య)తల్లి,దండ్రులు ఇటీవల మృతి చెందారని తెలుసుకుని ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ సమస్యలు పరిష్కారం మార్గం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా సంగవరం లో సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి.కార్తీక్ రెడ్డి, చౌకల కృష్ణయ్య, గురవయ్య తదితరులు ఉన్నారు.

ఎన్నికల సమీపిస్తున్న వేళ విలువైన వస్తువులను తరలింపుకు

సరైన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోండి: సిఐ

కారులో తరలిస్తున్న కోటి రూపాయలు గుర్తింపు, పత్రాలు పరిశీలన అనంతరం అప్పగింత

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వ్యాపారస్తులు, శుభకార్యాలకు ప్రజలు నగదు, ఇతర విలువైన వస్తువులను తరలింపుకు సరైన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని చంద్రగిరి సీ.ఐ. రామయ్య తెలిపారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో గల గాధంకి టోల్ ప్లాజా వద్ద అనుమానాస్పదంగా కారులో తరలిస్తున్న కోటి రూపాయలను మంగళవారం పోలీసులు గుర్తించారు. వివరాలిలా ఉన్నాయి. టోల్ ప్లాజా వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కారులో నగదు తరలిస్తున్నట్లు సమాచారం అందింది. టోల్ ప్లాజా వద్దకు కారు రాగానే పోలీసులు తనిఖీ చేయగా సదరు కారు లో కోటి రూపాయలు నగదు ఉన్నట్లు కనుగొన్నారు. విషయాన్ని చంద్రగిరి ఎస్ ఐ అనితకు సమాచారం అందించారు. ఎస్ఐ అనిత తమ సిబ్బందితో టోల్ ప్లాజా వద్దకు వెళ్లి పరిశీలించారు. నగదును తరలిస్తున్న వ్యక్తులు సరైన ధ్రువపత్రాలు చూపించి, ఈ నగదు బెంగళూరుకు చెందిన ఓ కన్స్ట్రక్షన్ కంపెనీకి చెందినదని బెంగుళూరు నుండి చెన్నైకి తరలిస్తున్నామని తెలపడంతో ఎస్ఐ అనిత విషయాన్ని తమ పై అధికారులకు తెలియజేసారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఎస్ ఐ సంబంధిత వ్యక్తులకు నగదును అప్పగించినట్లు సి.ఐ.రామయ్య తెలిపారు.

ముక్కంటి సేవలో స్వరూపానంద సరస్వతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని మంగళవారం శారదా పీఠం స్వామీజీ స్వరూపానంద సరస్వతి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఈయనను సత్కరిం చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

గంగుడుపల్లి అటవీ ప్రాంతంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

- స్పందించిన అటవీ అధికారులు హిటాచిని సీజ్ చేసిన ఎఫ్ఆర్ఓ మాధవి

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, గంగుడుపల్లి గ్రామ సమీపంలోని పెద్ద బావి చెరువు పై భాగంలోని అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలోకి భారీ యంత్రాలతో రోడ్డు నిర్మాణం సాగిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎర్రచందనం స్మగ్లర్లు, మట్టి మాఫియా గ్యాంగ్ చేస్తున్నట్లు సమా చారం. దీనిపై పనపాకం అటవీ క్షేత్రం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఉంది. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే శేషాచలం కొండల్లో నుం చి ఎర్రచందనం దుంగలను గంగుడుపల్లి అటవీ ప్రాంతానికి తరలి ంచి, అక్కడ నుంచి వాహనా లను సులువుగా రవాణా చేసుకోవడానికి రోడ్డు నిర్మిస్తున్నట్లు స్థానికులు అంటున్నారు. తిరుపతి జిల్లా డి ఎఫ్ ఓ సతీష్ రెడ్డి వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణానికి ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా అటవీ అధికారి ఎఫ్ఆర్ఓ మాధవి స్పందించి హిటాచిని సీజ్ చేసినట్లు సమాచారం. ఎఫ్బి వోలు యుగంధర్ లోకేష్ స్ట్రైకింగ్ ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర టిడిపివాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా బిరుదాల భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర టిడిపివాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శిగా తిరుపతి రూరల్ మండలం, తుమ్మ లగుంట గ్రామానికి చెందిన బిరుదాల భాస్కర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు మంగళవారం నియామ కపు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన నారా చంద్రబాబు నాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు చంద్రగిరి నియోజ కవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన బాధ్యతలను త్రికరణ శుద్ధితో నిర్వర్తిస్తానని తెలియజేశారు.చంద్రగిరి నియోజకవర్గం లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తానని,రాష్ట్రంలో టిడిపి అధికారంలో రావడానికి కష్టపడి పని చేస్తానన్నారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ప్రచారం చేసి టిడిపి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన బిరుదాల భాస్కర్ రెడ్డికి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షుడు ఏ. ఈశ్వర్ రెడ్డి,ఈ.మధుసూదన్ నాయుడు,వైకుంఠం శ్రీధర్ నాయుడు,గౌస్ బాషా,వి. సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా రాష్ట్రస్థాయి టెలి లా వర్క్‌షాప్ ,మేళా

- ఉత్తమ వి ఎల్ ఈ గా అవార్డు అందుకున్న సి ఎస్ సి వరదయ్యపాలెం మండల కోఆర్డినేటర్ ఎలియాజర్ పల్లిపట్టు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : విజయవాడలో మరీస్ స్టెల్లా ఆడిటోరియం నందు స్టేట్ లెవెల్ టెలి లా వర్కుషాప్ మరియు మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా సి ఎస్ సి స్టేట్ హెడ్ రవి కుమార్ మాట్లాడుతూ 2010 లో 5000 సెంటర్లతో మొదలుపెట్టి ఇప్పుడు 25000సెంటర్లతో సర్వీసులు అందిస్తున్నట్లు తెలిపారు. పి ఎం జి దిశా ప్రాజెక్ట్ ద్వారా దేశమంతటా 50లక్షల ప్రజలకు ఇప్పటి వరకు డిజిటల్ లిటరసీ అందించామని హర్షం వ్యక్తం చేసారు.ఐ జి ఆర్ ఎస్ కమీషనర్ రామ కృష్ణ మాట్లాడుతూ ఈ స్టాంప్ సర్వీస్ను సి ఎస్ సి సెంటర్ల ద్వారా కొనసాగించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సెంటర్ల ద్వారా రిజిస్ట్రేషన్ సర్వీస్ లు, మ్యారేజ్ సర్టిఫికెట్ లకు కూడా అప్లై చేసుకోవచ్చు అన్నారు.భవిష్యత్తులో ఈ స్టాంప్ లను తొలగించి ఇంకా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చేస్తున్నాము అన్నారు. ఇందు వలన ఈ స్టాంప్ పేపర్ కొల్పోయినప్పటికి వినియోగదారునికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉంటుందన్నారు.కమిషనర్ ఈస్టాం ప్ పోస్టర్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమం నందు సెక్రటరీ ఆఫ్ లా సత్యం ప్రభాకర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆంధ్ర ప్రదేశ్ నందు రెండు లక్షల వరకు కేసులు రిజిస్ట్రేషన్ అయినట్లు తెలిపారు. దాదాపుగా 20 మంది ప్యానెల్ లాయర్ల ద్వారా ఉచితంగా సలహా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.సి ఎస్ సి సెంటర్లలో సెక్షన్ 12 ప్రకారం ప్రజలు ఉచితంగా సలహాలు పొందవచ్చని అన్నారు.ప్రస్తుత విద్యార్థులు కూడా లా కోర్స్ చేయడం చాలా సులభతరం మరియు లా కోర్స్ చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి కూడా ప్రభుత్వం నుండి వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహా యం అందుతుంది అన్నారు. ఈ సేవలను అందిస్తున్న ప్యానెల్ లాయ ర్లను అభినందించారు.20 మంది ప్యానెల్ లాయర్లతో పోస్టర్ విడుదల చేసారు.అదేవిధంగా సి ఎస్ సి మీసేవ స్పెషల్ సెక్రటరీ సుందర్ మాట్లాడుతూ 2015 లో మీసేవలు సి ఎస్ సి నందు అందుబాటులోకి వచ్చాయి అన్నారు.ఈ కార్యక్రమం లో ఒకప్పటి గ్రామీణ ఇస్టోర్ సి ఓ ఓ రాజకిషోర్ పాల్గొనడం ఆకర్షణీ యం.ప్యానెల్ లాయర్లు ఇరిగి రాజీవ్, కవిటి నరేష్, ఆదర్శ్ లు ఉత్తమ లాయర్లు గా అవార్డు అందు కున్నారు.ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల నుండి టెలి లా సర్వీస్ నందు అత్యధిక కేసులు రిజిస్టర్ చేసిన వరదయ్య పాలెం మండల కోఆర్డినేటర్ ఎలియాజర్ పల్లిపట్టు, ఓగురు అనిల్ ను ఉత్తమ వి ఎల్ ఈ లుగా ప్రశంసలు అందుకొని టెలి లా స్టేట్ ఇంచార్జి వినయ్, స్టేట్ హెడ్ రవికుమార్ చేతులమీదుగా అవార్డు అందుకు న్నారు.ఈ కార్యక్ర మం నందు టెలి స్టేట్ ఇంచార్జ్ వినయ్,గ్రామీణ ఈ స్టోర్ సైదావలి, ప్యానెల్ లాయర్లు హేమశ్రీ, షైక్ అబ్దుల్, ఇరిగి రాజీవ్, కవిటి నరేష్, ఆనంద్ కుమార్,మానస, ఉమ్మడి జిల్లాల వి ఎల్ ఈ లు మొహమ్మద్ రఫీ, ఓగురు అనిల్, పసుపుల లవకుమార్, ఉదయ్ కిరణ్, ఆదిత్య, రాజాజీ,గురు రాఘవేంద్ర, అదెప్ప,ప్రకాశ్,కృష్ణవేణి, హరికృష్ణలు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం: ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్ చెప్పారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను మంగళవారం ఆయన ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆలయ పరిపాలన భవనంలో అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్ మాట్లాడుతూ... మహాశివరాత్రి పర్వదినాన సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇందుకు ఆలయ అధికారులతో పోలీసులు సమన్వయం చేసుకోవాలన్నారు. క్యూలైన్లలో తొక్కిసలాట జరగకుండా చూస్తామన్నారు. బ్రహ్మోత్సవాలలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక ఆదిదంపతుల కల్యాణం రోజున బాల్య వివాహాలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, డీయస్పీ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ కోరుతూ భాగ్యరాజ్ దరఖాస్తు

విశాలాంధ్ర - పుత్తూరు రూరల్ : పుత్తూరు మండలం వేపగుంట గ్రామనికి చెందిన డాక్టర్ ఎ భాగ్యరాజ్ చిత్తూరు లోక్ సభ నియోజకవర్గ భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా పరిశీలిం చాలని కోరుతూ విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో కాంగ్రెస్ పార్టీ నాయ కుడు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు సుమారు 25 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాను సేవలందించానని మరియు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా తెలిపారు గతంలో ఉన్న పీసీసీ అధ్యక్షుల నాయకత్వంలో నూ మరియు ఇప్పుడున్న పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల గారి నాయకత్వం లో రెట్టింపు ఉత్సాహంతో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా చూడాలని కార్యకర్తగా పనిచేస్తున్నట్లు తెలిపారు తనను పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పురందరేశ్వరిని కలిసిన బిజేపి నాయకులు

విశాలాంధ్ర-కోట: కోట మండలం నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ రెడ్డి,నాయ కులు పాదర్తి.కోటారెడ్డి,బాలకృష్ణయ్య నాయుడు,కిరణ్ కుమార్ రెడ్డి విజయవాడలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరిని కలిశారు. ఈసందర్భంగాస్థానిక సమస్యలు గురించి తెలిపారు,అలాగే పార్టీ ప్రతిష్ఠానికి చేపడుతున్న చర్యలు గురించి వివరించారు.నిరంతర ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలనిపురందరేశ్వరి వారికి సూచించారు.

వీరభద్రుని ఆలయంలో భారీ అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు. దాతలుగా బొలిగల వెంకటరామయ్య జ్ఞాపకార్థంకుమారుడు బాబు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

పాపారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించిన పొణకా దంపతులు

విశాలాంధ్ర - గూడూరు : వాకాడు మండలం గొల్ల పాలెం గ్రామంలో సీనియర్ వైకాపా నాయకులు పాపారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. గూడూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పొణకా శివకుమార్ రెడ్డి, స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ దంపతులు మంగళవారం గొల్లపాలెంలోని వారి స్వగృహానికి చేరుకొని పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబం సభ్యులను పరామర్శించారు.

కంటి చికిత్సకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 15వ వార్డులో టీడీపీ కార్యకర్త రాజేశ్వరమ్మకి కంటి ఆపరేషన్ నిమ్మిత్తం మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ అందించిన 5 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని మంగళవారం టీడీపీ నాయకులు బాధితు రాలికి అందించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దువ్వూరు రవీంద్ర రెడ్డి, వాసిలి ప్రవీణ్, కుమ్మరు సుమన్, కార్యాలయం ఇంచార్జ్ పరిమళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భూమిలో నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం

విశాలాంధ్ర -చిత్తూరు: కర్ణాటక నుంచి తీసుకొచ్చి భూమిలో నిలువ ఉంచిన మద్యాన్ని చిత్తూరు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి సుబ్బరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెనుమూరు మండలం ఉగ్రాణం పల్లి వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కర్ణాటక నుంచి మద్యం ప్యాకెట్లను తీసుకొచ్చి భూమిలో పాతిపెట్టినట్టు సమాచారం రావడంతో మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగింది అన్నారు. ఆ ప్రాంతంలో భూమిలో దాచిపెట్టిన 80 వేల రూపాయల విలువ చేసే కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . ఈ ఘటనకు సంబంధించి నిందితులు పరారీలో ఉన్నారని వారికోసం గాలిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని తెలిపారు.

పాఠశాలకు ప్రతిష్ట,తల్లిదండ్రులకు కీర్తి తీసుకురావాలి

- ప్రధానోపాధ్యాయుడు కే.రమణయ్య

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ :- మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సరస్వతి మందిరం ఎదుట పచ్చని మామిడాకులతోరణాలతో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహిం చారు. బాలికలు పరికిణి లో వచ్చారు, బాలురు తెలు గు సాంప్రదాయ పద్ధతులు 'పంచి' కట్టుకొని వచ్చారు, పాఠశాల ఆవరణ అంతా కోలాహాలంగా పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు కె.రమణయ్య మాట్లాడుతూ విద్యా ర్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయన్నారు. పాఠశాలకు ప్రతిష్ట, తల్లిదండ్రులకు కీర్తి తేవాలన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సంయుక్తంగా మాట్లాడుతూ లక్ష్యం సాధించ డానికి ఏకాగ్రత అవసర మనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావా లన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్క పదవ తరగతి విద్యార్థినీ విద్యా ర్థులకు బహుమతిగా అందించడం జరిగింది. తదనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భరత నాట్యం తదితర నృత్యాలను, జానపద కళా రూపాలను ప్రదర్శించి విద్యార్థులు పలువురుని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కుమార్ ,తెలుగు పండితులు శ్రీనివాసుల, పేర్నిటి సుబ్బారావు, పూడి ధనుంజయ, శ్రీహరి, సురేష్, పాఠశాల మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-ఏర్పేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన ఏర్పేడు మండలం చిందేపల్లెలో పర్యటించారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలి కారు. చిందేపల్లెకు చెందిన వెంకటేష్, శాంతమ్మ, శృతి వారి కుటుంబ సభ్యులు సుమారు 20మంది వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంలో డాక్టర్ మురళి కృష్ణ చేసిన సేవలకు కేంద్ర సంస్థ విశిష్ట పురస్కారం

విశాలాంధ్ర- తిరుపతి : టీటిడి ఆయుర్వేద వైద్యశాల తో పాటు తిరుపతి నగరంలో 36 సంవత్సరాలుగా డాక్టర్ మురళీకృష్ణ ఆయుర్వేద వైద్యులుగా విశేష సేవలు అందించారు. దక్షిణ భారత దేశంలో ఆయన ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన ఆయుష్ అనుబంధ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదిక్ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణను ఫెలో ఆఫ్ నేషనల్ అకాడమీఆఫ్ ఆయుర్వేదిక్ అవార్డు ప్రధానం చేశారు. కేంద్ర ఆయుష్ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ కొటేచా డాక్టర్ మురళీకృష్ణ ను ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ భారతీయ సనాతన వైద్య విధానాన్ని ప్రజలందరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. చికిత్సపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించేందుకు ఆయుర్వేదం చక్కని మార్గ నిర్దేశమని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం అధ్యక్షులు పద్మభూషణ్ వైద్య దేవేంద్ర త్రిగురు, నేషనల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ వందన, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద డైరెక్టర్ తనుజ నేస్రి పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలలో పులివర్తి నానిని గెలిపించండి

విశాలాంధ్ర - పాకాల : రాబోయే అసెంబ్లీ ఎన్నికల లో టిడిపికి ఓటు వేసి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి ప్రజలను కోరారు. మంగళవారం పాకాల మండలంలోని పంటపల్లి , సామిరెడ్డివల్లి గ్రామపంచాయతీలలో ధనలక్ష్మి ఆధ్వర్యంలోబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలిపారు. మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి పులి వర్తి నాని కృషి చేస్తారని కావున వచ్చే ఎన్నికలలో నానిని గెలిపించాలని ప్రజలనుకోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కిమ్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి వద్ద గల స్కిమ్స్ కళాశాలలో మంగళవారం రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్, కళాశాల కరస్పాండెంటు మిద్దెల హరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాంగణ ఎంపికలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తిరుపతి జిల్లా పరిశ్రమల హబ్ గా అభివృద్ధి చెందిందన్నారు. విద్యార్థులు ఎంబీఏ, ఎంసీఏ వంటి వృత్తి విద్యను అభ్య సించి ఉపాధి అవకాశాలను పెంచు కోవాలన్నారు. ప్రతి యేటా రిలయన్స్ వారు తమ కళాశాలలో ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తున్నందు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ నుంచి విచ్చేసిన హెచ్ఆర్ భాను ప్రకాష్, మార్కెటింగ్ మేనేజర్ హరీష్ సుంకార రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను ఎంపికచేసి నియామక పత్రాలను అందించారు. అనంతరం భాను ప్రకాష్ హరీష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి, డైరెక్టర్ ఏ.శ్రీ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారులు దాడులు పెట్రోలు బంకు సీజ్

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండల కేంద్రంలో ఉన్న భారత్ పెట్రోల్ బంకు లో డీజిల్ ,పెట్రోలు తక్కువ పడుతున్నారని సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు గత పది రోజుల క్రితం దాడులు చేసి డీజిల్ పెట్రోల్ తక్కువ పట్టడం వాస్తవం అని నిర్ధారణ చేసి పెట్రోల్ బంకును మూసేశారు.దీంతో మండల కేంద్రం చుట్టూ ఉన్న పల్లెల ప్రజలు పెట్రోలు డీజిల్ కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది.మనిషి జీవనార్థమై పెట్రోల్, డీజిల్ నిత్యవసరమైంది అదే అణువుగా చూసుకొని బాలాయపల్లి మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ప్రజలను మోసం చేస్తూ లీటర్ పెట్రోల్ కు 100 మిల్లీ లీటర్లు తక్కువ పట్టడం గమనించిన ప్రజలు విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో విజిలెన్స్ అధికారులే స్వయంగా వచ్చి లీటర్ బాటిల్ లో ఒక లీటర్ పెట్రోల్ పట్టించుకున్నారు అందులో 100 మిల్లీ లీటర్లు, తక్కువ రావడం గమనించి. ఐదు లీటర్ల క్యాన్ లో 5లీటర్ల పట్టారు.అందులో అరలీటరు తక్కువ రావడంతో వెంటనే పెట్రోల్ బంకును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు అవస్థలు పడటం తప్పడం లేదు.

చౌడేపల్లి ఆర్టీసీ బస్టాండును వాడుకలోకి తీసుకువచ్చి, మౌలిక వసతులు కల్పించాలి : సిపిఐ నేత జనార్ధన్

విశాలాంధ్ర-చౌడేపల్లి : చౌడేపల్లి పలమనేరు మార్గంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టణం నుంచి వందలాదిగా ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారన్నారు. అయితే సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సులన్నింటినీ ప్రస్తుతం పలమనేరు బస్సులు ఆగుతున్న ప్రాంతానికి మళ్ళించాలని శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను మరమ్మత్తులు చేయించాలన్నారు. ముఖ్యంగా మహిళలు వృద్ధుల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్ వినియోగంలోకి తీసుకు రాకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తా మన్నారు. ఈ సమావేశంలో పలువురు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు గ్రౌండ్‌ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - సదుం : మంగళవారం సదుము మండలంలోని పోలీస్ గ్రౌండ్‌లో చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో 22 లక్షలతో ఏర్పాటుచేసిన పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి నేరుగా చేకూరుతుందని చెప్పారు. సీఎం చొరవతో మండలాల్లో సైతం టౌన్లలో మాదిరి పార్కులు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు . ఇవే పిల్లలకు పెద్దలకు ఎంత ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి ,వైస్ చైర్మన్ విశ్వనాథ్ ,వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ,ఎంపీపీ ఎల్లప్ప,జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అమరావతి పుట్టరాజు, ధనుంజయ రెడ్డి ,సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ ,సోమల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు ,ఉపాధ్యక్షుడు శివారెడ్డి ,ఎంపీటీసీ ఆనంద, సర్పంచులు ఉషారాణి, శ్రీనివాసులు రెడ్డి ,వైకాపా నాయకులు ధన శేఖర్ రెడ్డి, షబ్బీర్,రెడ్డప్పరెడ్డి నాగభూషణ్ రెడ్డి డాక్టర్ ఇందాద్, కాలేశా, అమ్జాద్, మోహన్ రెడ్డి ,ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. చౌడేపల్లి సిఐ కృష్ణారెడ్డి, సదుం ఎస్సై మారుతి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన ..తహసీల్దారు

విశాలాంధ్ర -బాలాయపల్లి : బూతు లెవెల్ అధికారులు వారి పరిధిలో ఉన్న ఓటర్ లకు ఈవీఎంలపై అవగాహన కల్పించాలని తాసిల్దార్ కే పుల్లారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు సూపర్వైజర్లకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటర్లతో కలిసి ఈవీఎం లో ఏ విధంగా ఓట్లు ఎలా వేయాలో తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి ఓటు ఏ గుర్తు కు వేసారో వి వి ప్యాట్ రసీదు వస్తుందన్నారు.ప్రతి బూతు కేంద్రం పరిధిలో ఉన్న ఓటర్ లకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మహబూబ్ సుభాని,ఏ ఎస్ ఓ వసుంధర్, శివ ప్రసాదు రేణుక,సాయి, సత్తార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఢీకొన్న పల్సర్

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలంలోని ఆమిని గుంట గ్రామపం చాయతీ బూరగపల్లికి చెందిన మునివెంకటమ్మ (75) వారపు సంతకు వెళ్ళి తిరిగి తన గ్రామానికి వెళ్తున్న వృద్ధురాలిని కొటాక్ మహేంద్ర బ్యాంకు సమీపంలో పుంగ నూరు వైపు నుండి తిరుపతి వైపు వెళ్తున్న పల్సర్ ఢీ కొంది. వృద్ధు రాలు మునివెంకటమ్మ కుడికాలు విరిగింది. అతడిని పట్టు కొనేందుకు ప్రయత్నించగాతప్పించుకు పారిపోయాడు.

చిత్తూరు మాజీ ఎమ్మెల్యేలను తరిమి కొట్టండి - విజయానందరెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: గత పాలకులు చేసిన పాపాలతోనే చిత్తూరు చిత్తు చిత్తయ్యిందని వైసిపి అభ్యర్థి విజయానందరెడ్డి నిప్పులు చెరిగారు. ప్రైవేటు టీచర్ల ఆత్మీయ సభలో ఆయన . మాట్లాడుతూ తాజాగా పార్టీ మారడానికి సిద్ధపడ్డ ప్రస్తుత ఎమ్మెల్యే పై ఆయన మండి పడ్డారు. మూడు సార్లు ఓడి పోయాడని జాలితోనూ, జగనన్న పై ఉన్న నమ్మకంతోనూ చిత్తూరు ప్రజలు చూపించిన విశ్వాసాన్ని ఆయన వమ్ము చేసాడన్నారు. చిత్తూరు లో కనీవినీ ఎరుగని రీతిలో అవినీతి , భూ కబ్జా లతో చిత్తూరును దద్దరిల్లిల్లే లా వ్యవహరించాడని అన్నారు. గత పాలకులలో సత్యప్రభ , మనోహర్ లు మాత్రమే తమ తమ శక్తి మేర తాము వ్యక్తిగతంగా చిత్తూరు అభివృద్ధికి పాకులాడారని, మిగిలిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు చిత్తూరును సర్వనాశనం చేసారన్నారు. అమ్ముడు పోయిన ఆ ఇద్దరూ ఒకే గూటికి చేరి బెంగళూరు నుండి ప్యారాచ్యూట్‌లో దిగిన ఇంపోర్టడ్ నాయకుడి పంచన చేరారని విమర్శించారు. జంప్ ఐన ఇప్పటి ఎమ్మెల్యే ల్యాండ్‌లను మాత్రం కబ్జాలు మాత్రమే చేసాడు కాని ప్యారాచ్యూట్ అభ్యర్థి బిల్డింగ్‌లతో సహా కబ్జా చేస్తాడని, చిత్తూరు ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు. ప్రభుత్వం వచ్చిన మొట్ట మొదటి నుండి తన శక్తి మేర తన సొంత నిధులతో తన ప్రజలకు ఆపదలలోనూ , అత్యవసరాలలోనూ ఆదుకున్నానని తనను ఆదరించమని కోరారు. తనపై చిత్తూరు ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని , అలా చేసి చిత్తూరు ప్రజల ముందు తలదించుకొనే పరిస్థితి తెచ్చుకోనని విజయానందరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి బోయకొండ పర్యటన

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనలో భాగంగా బోయకొండ వద్ద రూ.1.89 కోట్లతో నెడ్ క్యాప్ ఏర్పాటు చేసిన 300 కే.వి సోలార్ రూఫ్ టాప్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అదేవిధంగా రూ.25 లక్షల తో బోయకొండ వద్ద నూతనంగా నిర్మించిన ఉద్యానవనం ను ప్రారంభించిన మంత్రి కార్యక్రమం లో వై.కా.పా రాష్ట్రకార్యదర్శి పెద్దిరెడ్డి, పికెఎం ఉడా చైర్మన్ వేంకటరెడ్డి యాదవ్, చిత్తూరు చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి,చౌడేపల్లి వై.కా.పా అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు.జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు,యం.పి.పి గాజుల రామ్మూర్తి,సర్పంచ్ సోని,బోయకొండ ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి,ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మెన్ కళ్యాణ్ భరత్,సింగిల్ విండోచైర్మెన్ రవిచంద్రారెడ్డి,వైస్ యం.పి.పిలు నరసింహాయాదవ్, సుధాకర్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ,బోయకొండ కమిటీ సభ్యులు పవన్,యువజన విభాగము కార్యదర్శి హరీష్ రాయల్,యం.పి.టీ.సి తొండా(శ్రీరాములు,యస్సి సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య.వాణిజ్య విభాగాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గ్రంథెం మంజునాథ్,సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ యం.జయచంద్ర,మండలం లోని సర్పంచులు,యం.పి.టి.సి లు,నాయకులు ,కార్యకర్తలు.ఆలయ సిబ్బంది, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చెన్నై యువకుడి సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - తడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చెన్నై యువకుడు సైకిల్ యాత్రికుడు బిసాల్ సఖా అన్నారు. చెన్నై నుండి మలేషియాకు దాదాపు 6000 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం తడ మండల పరిధి,లోని అక్కం పేట వద్ద విశాలాంధ్ర విలేఖరికి తారసపడ్డారు. చెన్నై యువకుడు బిశాల్ మాట్లాడుతూ ప్రపంచం గ్రీన్ ఇండియా మూమెంట్ లో భాగంగా తమిళనాడు రాష్ట్రం చెన్నై టి నగర్ నుండి మలేషియాకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజుకు 100 కిలోమీటర్ల చొప్పున దాదాపు 6 నెలల పాటు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ మలేషియాకు చేరుకుంటానని అనంతరం మలేషియా నుండి ఆస్ట్రేలియాకు కూడా సైకిల్ ర్యాలీ నిర్వహిస్తానన్నారు.

సికె పల్లి పంచాయతీలో చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పల్లెబాట

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ పరిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అపూర్వ స్వాగతం పలికారు అనంతరం ధ్యానేష్ రెడ్డి గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు తమ పెద్దనాన్న నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న గుర్తు చేశారు రాష్ట్రం, చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే గా మా అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి,మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు అత్తూరు దామోదర రెడ్డి, ఎంపిటిసిలు యం మంజుల సిద్దారెడ్డి,కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,జి మునేంద్రబాబు, ఎద్దుల రాజేష్, డివిజనల్ అధ్యక్షులు ముచ్చెలి భాస్కర్ రెడ్డి,తాతిరెడ్డి వెంకటరెడ్డి, సరసాని చిట్టిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మహేంద్ర రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు వల్లేటి భాను కుమార్ రెడ్డి, రామిరెడ్డి, భాస్కర్ రాయలు,యశ్వంత్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా కాండ్ర నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సనత్ నగర్ వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాండ్ర నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూర్ణ చంద్ర, అశోక్ రెడ్డి, చింతం రెడ్డి, సురేష్ రెడ్డి, ఎల్లసిరి సుధీర్ రెడ్డి, రూపేష్ రెడ్డి, జలీల్ భాయ్, రూపేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ముని, సాయి కుమార్, రాజా, శశి, గిరిబాబు, ఆత్మకూరు ప్రశాంత్, రావుల సతీష్, సాయి, దాసరి వెంకటేశ్వర్లు, బండి వంశీకృష్ణ ముస్లిం మైనారిటీస్ అల్తాఫ్, బాబు, దుగ్గన వినోద్ యాదవ్, షబ్బీర్, క్రిస్టియన్ మైనారిటీ టీ.జె మార్క్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పుత్తూరులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న కొళాయి ట్యాప్‌ను పునర్దించాలని ధర్నా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్నటువంటి కొళాయి టాప్ ను పునరధించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు నడి బోర్డులో ఉన్నటువంటి కొళాయి టాప్ ను మున్సిపల్ అధికారులు నిలిపివేయడం ప్రజల త్రాగునీరును అడ్డుకోవడమని ఆరోపించారు అంబేద్కర్ సర్కిల్లో ఉన్నటువంటి కొళాయి వల్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులు వృద్ధులు, విద్యార్థులు, వికలాంగులు, వ్యాపారస్తులు, ఆటో కార్మికులు, పుత్తూరులో నడుస్తున్నటువంటి ప్రజలు ఆ కుళాయిని నిలిపివేయడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు ఈ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడే ఎండలో తీవ్రం కావడం వలన త్రాగునీరుకు పుత్తూరు పట్టణంలో ఇబ్బందులు పడుతుంటే ఒకపక్క మున్సిపల్ అధికారులు ఉన్న కొళాయిని మూసివేయడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ గారు ఏఈ గారు స్పందించే వెంటనే ఆ కొళాయిని పునరాదించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణంలోని ప్రజలందరినీ విద్యార్థులను, వ్యాపారస్తులనుకూడగట్టి అంబేద్కర్ సర్కిల్ రాస్తారోకో నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై సందయ్య,ఏ విజయ్, సుధాకర్, మనోహర్, కృష్ణమూర్తి, ఏ రవి విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పరికరాలు సమకూర్చుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) శాఖలపై జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు విపత్తు నిర్వహణ , అగ్నిమాపక శాఖ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) శాఖలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.సంబంధిత జిల్లా ఫైర్ అధికారి రమణ య్య వివరిస్తూ విపత్తు స్పందనలో భాగంగా వరదలు, తుఫాన్లు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర విపత్తులలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ సమయంలో 73 మందిని కాపాడడం జరిగిందనీ వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధునాతన పరికరాలు సమకూర్చుకోవాలని ఏదేని ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని సూచించారు. మోడల్ అగ్నిమాపక కేంద్రం కొరకు స్థల ప్రతిపాదన విషయమైత్వరిత గతిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ ఆఫీసర్ రాజేంద్ర వివరిస్తూ కల్తీ సారా, గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నియంత్రి స్తున్నామని తెలిపారు. చెన్నై, బెంగుళూరు, బోర్డర్ చెక్ పోస్టులో తరచూ తనిఖీలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. గంజా నియంత్రణలో 2023 సం.లో అత్యధి కంగా 64 కేసులు నమోదయ్యాయని, మాదక ద్రవ్యాల నియంత్రణ, నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. కళాశాలలు, ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు పై హోర్డింగులు ప్రచార సామాగ్రి వినియోగించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వైజాగ్, బెంగుళూరు, చెన్నై నుండి రాకపోకలపై నిఘా ఏర్పాటు చేశామని, అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక బోర్డర్ చెక్ పోస్టులు ఆరు ఏర్పాటు చేమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో పక్కాగా విధులు నిర్వర్తిం చాలని సూచించారు .కలెక్టర్ తాను ఎల్లవే ళలా అందుబాటులో ఉండి తన వంతు సహకారం అంది స్తామని, ఎన్ కార్డ్ సమావేశం త్వరలో నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్య రహిత జిల్లాగా చేయడానికి మన మందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెబ్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై వేంకటాద్రిరాముడు

విశాలాంధ్ర – చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం శ్రీనివాసుడు శ్రీరాములు వారి అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 8 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు శ్రీవారి కల్యాణమండపంలో వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణ రథోత్సవము వైభవంగా జరుగింది. రాత్రి 7 నుండి 8 గంటల వరకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీసిటీలోని 'టి హెచ్ కె' ప్లాంట్ విస్తరణకు భూమిపూజ

– 300 కోట్ల పెట్టుబడితో ప్లాంట్ నిర్మాణం

విశాలాంధ్ర – తడ : లీనియర్ మోషన్ గైడ్లు, రవాణా వాహనాల సామగ్రి తయారీలో పేరుగాంచిన జపాన్ కు చెందిన టి హెచ్ కె కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ టి హెచ్ కె ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ విస్తరణకు మంగళవారం శ్రీసిటీలో భూమిపూజ జరిగింది. టీ హెచ్ కే గ్రూప్ ఛైర్మన్, సీఈఓ అకిహిరో తెరమాచి అధ్యక్షతన నూతన ప్లాంట్ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఎస్ఎంసిసి హెచ్క్యూ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మిమోరి, ఎండి షిమిజు, జనరల్ మేనేజర్ వతనాబే, ఇతర పలువురు విశిష్ట అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అకిహిరో తెరామాచి మాట్లాడుతూ, తమ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఈ విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కొత్త వర్క్‌షాప్, కేంద్రీకృత డెలివరీ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తిని పెంచడం, కార్యకలాపాలను సులభతరం చేయడం, కస్టమర్‌లకు నాణ్యమైన ఉత్పత్తులను అందచేయడం తమ వ్యూహాత్మక ప్రణాళికగా పేర్కొన్నారు. శ్రీసిటీ ప్లాంట్ కు పలు అదనపు ప్రయోజనాలు ఉన్నాయన్న ఆయన, భవిష్యత్తులో యూరోప్, ఆఫ్రికన్ మార్కెట్‌లలో వృద్ధి సాధించే దిశగా టీ హెచ్ కే ఇండియా ప్రయత్నాలు సాగుతున్నా యని వెల్లడించారు. మరో ముఖ్యమైన మైలురాయిని అధిగమించిన టీ హెచ్ కే బృందాన్ని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. వీరి కృషి, అంకితభావం ఫలితంగా అతి తక్కువ సమయంలో ప్లాంట్ విస్తరణకు దారి తీసిందన్నారు. దీని ద్వారా ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధి, మరింత ఉపాధి కల్పన జరుగనుందంటూ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో పెరుగుతున్న వ్యాపార అవకాశాల దృష్ట్యా ఇప్పటికే శ్రీసిటీలోని 20 శాతం తయారీ పరిశ్రమలు తమ ప్లాంట్ల విస్తరణ చేపట్టాయని వెల్లడించారు. ఈ తరహా విస్తరణలు శ్రీసిటీ వ్యాపార అనుకూల పర్యావరణ వ్యవస్థకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. రూ. 300 కోట్లు పెట్టుబడితో నిర్మిస్తున్న కొత్త ప్లాంట్ ద్వారా ప్రత్య క్షంగా పరోక్షంగా మరో 250 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. నవంబర్ 2021 నుండి పనిచేస్తున్న శ్రీసిటీలోని టీ హెచ్ కే ఇండియా ప్రస్తుత ప్లాంట్ లో ఇప్పటికే దాదాపు 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

జర్నలిస్టుల విధులను అడ్డుకున్న

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

– ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

విశాలాంధ్ర- తిరుపతి : చిత్తూరు జిల్లా వి.కోట మండల కేంద్రమైన వి.కోటలో సోమవారం రాత్రి తమ విధి నిర్వహణలో భాగంగా వెల్లిన విలేకరులను అడ్డుకోవడమే కాకుండా తప్పుడు కేసులతో వేధిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానికంగా జరిగే ప్రముఖ ఉత్సవాలను వార్తలుగా ఇవ్వడం జర్నలిస్టుల విధి. ఇందుకోసం వెళ్ళిన వీకోట విలేఖరులను అడ్డుకోవడంతోపాటు దుర్భాషలాడి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎం ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో విలేకరుల తప్పిదం లేకపోయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి జగన్ మోహన్ రెడ్డి (ఆంధ్రజ్యోతి), సునీల్ (రాజ్ న్యూస్) రోషణ్ (స్వతంత్ర టీవీ) అశోక్ (v6)ల పై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. స్థానికంగా జాతరలు, ఉత్సవాలు జరిగినప్పుడు వార్తలను స్థానిక విలేకరులు వార్తలు కవర్ చేయడం లో బాధ్యత ఉంటుంది. అయితే పోలీసులు విలేకరుల ప్రాథమిక విధులను అడ్డుకోవడాన్ని ఏపీయూడబ్ల్యూజే తీవ్రంగా ఖండిస్తోంది. ఈ విషయంలో పోలీసులు తమకు తాముగా ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం తో పాటు ప్రైవేట్ గా కోర్టులో కేసు వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారమే స్పందన లక్ష్యం

: కమిషనర్ అదితి సింగ్

విశాలాంధ్ర- తిరుపతి : ప్రజల నుండి వచ్చే సమస్యలకు పరిష్కరమే స్పందన లక్ష్యంగా వుండాలని అధికారులనుద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ అర్జీలను స్వీకరించారు. స్పందనలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ కమిషనర్ కు వినతిపత్రం అందిస్తూ టౌన్ క్లబ్ ఫ్రీ సర్కిల్ కోసం అదేవిధంగా హిరో హెూండా షోరూమ్ ప్రక్కన వెలుతున్న రహదారుల మాస్టర్ ప్లాన్ రోడ్డుకు స్థలాలు ఇచ్చిన యజమా నులకు టి.డి.ఆర్ బాండ్లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా తిరుపతిలో అనాధ శవాల దహనక్రియలు నిర్వహించేందుకు మునిసిపల్ కార్పొరేషన్ తరుపున వాహనాన్ని ఏర్పాటు చేయా లని, నగరంలో తోపుడు బండితో రోడ్లపై ప్యాచ్ వర్కులు నిర్వహిస్తున్న మునిసిపల్ కార్మికు లకు వాహన సదుపాయం కల్పించాలని కోరడంతో, పరిశీలించి తగు చర్యలు తీసుకుం టామని కమిషనర్ తెలియజేయడం జరిగింది. సోమ వారం జరిగిన డయల్ యువర్ కమిషనర్ కు 11, స్పందనకు 22 సమస్యలపై పిర్యాధులు వచ్చినాయి. కోరమీన గుంట వద్ద, అదేవిధంగా టెలిఫోన్ కాలనీ వద్ద వీధి దీపాలు వెలగడం లేదని, కొత్తపల్లి సుబ్బారెడ్డి నగర్లో కొత్త కాలువలు నిర్మించాలని, లీలామహాల్ చేపల మార్కెట్ వద్ద దుర్వాసన ఎక్కువగా వస్తున్నదని, అదేవిధంగా కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ పిర్యాధులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, ఫైర్ అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ చిట్టిబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుచ్చిపై సోమస్కందమూర్తి

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం శ్రీ కామాక్షి సమేత శ్రీ సోమస్కందమూర్తి తిరుచ్చిపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడు గునా కర్పూర హారతులు సమర్పించారు. మహాదేవుడైన కపిలేశ్వరస్వామిని బ్రహ్మోత్సవ వేళ ఈ తిరుచ్చి వాహనంపై దర్శించే భక్తుల కోరికలు నెరవేరతాయని ఐతిహ్యం.అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీ సోమస్కంద మూర్తి, శ్రీ కామాక్షిదేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటె ండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్,బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.